# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 2, సంచిక 4 | మార్చి, 2022 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6 | బహిరంగ వేదిక |
| 7-8 | ఆలంబన క్షేత్రం |
| 9 | తెలంగాణ |
| 10-11 | ఆంధ్ర ప్రదేశ్ |
| 12 | ఒడిశా, ప. బెంగాల్ |
| 13 | ఛత్తీస్ గఢ్, |
| 14 | ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ |
| 15-16 | కలం స్నేహితులు |
| 17 | వివాహ వేదిక |
| 18 | ఆరోగ్యమస్తు |
| 19 | సౌందర్యమస్తు |
| 20-21 | ప్రతిభాస్థలి |
| 22 | భువన కరణం |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక విశేషాలు |


## "ఉపాధ్యాయులు గా శిష్టకరణాలు వారికీ వారే సాటి"
## - శ్రీ గిడుగు

ఉపాధ్యాయులుగా శిష్టకరణాలకు ఒక విశిష్టత ఉన్నది. "ఉపాధ్యాయులుగా శిష్టకరణములు వారికి వారే సాటి" అన్నారు కీ. శే. రావు సాహెబ్ శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు, బి.ఎ.యం.ర్.ఎ.యస్., గారు.

శుక్ల నామ సంవత్సరం అంటే క్రీ. శ. 1920 సం. లో బరంపురం నుండి ప్రచురించబడిన "బంధుసేన" అనే ప్రత్యేక సంచికకు వారు వ్రాసి పంపిన వ్యాసంలో కొంతభాగాన్ని ఈ దిగువను చదవండి.

*నేను సంపాదించిన విద్యకు మూలద్రవ్య మనదగిన భాషాజ్ఞానము భాషాభిమానము నాకు కలుగజేసినవారు బొంతలకోడూరు శిష్టకరణాలు బెహరా బైరాగి పట్నాయకులుగారు.*

*శ్రీ కూర్మం తాణా హిరమండలం ముఠా సముద్దారుగా మా తండ్రిగారు పర్వతాలపేట అనే గ్రామంలో ఉండగా దుందిభి సంవత్సరములో నేను పుట్టాను. ఒక బ్రాహ్మణుడు నాకు అక్షరాలు గుణింతము నేర్పినారు. అప్పటికి నేను ఆరేళ్ళ వాణ్ణి. పేర్లయినా సరిగా నేను వ్రాయలేకపోయినందున, బ్రాహ్మణ గురువు స్థానమందు పట్నాయకులు గారిని మా నాయనగారు నియోగించి, ఆయన చేత నాకు చదువు చెప్పించినారు. ఆయన వద్ద నేను చదువుకున్న కాలము రెండు సంవత్సరాలే. ఆ స్వల్ప కాలంలో రెండు శతకములు, ఆంధ్రనామ సంగ్రహము, అమరము ప్రథమ కాండము నాకు కంఠస్తముగా చేసినారు. పెద్దబాలశిక్షలోని చిల్లర విషయములు అనేకముగా చెప్పినారు. పంచరాశికముదాకా లెక్కలు కట్టడము నేర్పినారు. వ్యవహారాక భాషలో వ్రాసిన కథలు, ఉత్తరాలు చదవటం అలవాటుచేసినారు. అప్పుడు వల్లించిన శ్లోకాలు, పద్యాలు కొన్ని యిప్పటికినీ జ్ఞప్తియందున్నవి.*

*విద్యలు నేర్చినవారిలోనూ, విద్యలు నేర్పిన వారిలోనూ అగ్రగణ్యులు శిష్టకరణాలు. వీరిలో ఎన్నదగిన కవులున్నారు. ప్రాచీనాంధ్రభాష, వర్ధమాన వ్యవహారికాంధ్ర భాషలలో ఏది ఎట్టి రచనలో వాడవలెనో శిష్టకరణాలకు బాగా తెలుసును. లౌకిక వ్యవహారములు నిర్వహించడంలో వీరికి చాలా నేర్పుగలదు. గణితము వీరి కుల విద్య.*

శ్రీ గిడుగు వేంకట రామమూర్తి పంతులుగారు వ్రాసిన ఈ వ్యాసము కంటే వేరొక ప్రశంసా పత్రం అవసరమా ఉపాధ్యాయులుగా శిష్టకరణములు అగ్రగణ్యులనడానికి?

*- గుంపస్వామి కరకవలస*

*విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు*

*విజయనగరం.*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).


SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## టాప్ బిజినెస్ గ్రోత్ లీడర్స్ అవార్డ్ విజేతలు - 2022

ఇటీవల జరిగిన బిజ్‌టాక్ వరల్డ్‌లో "టాప్ బిజినెస్ గ్రోత్ లీడర్స్ అవార్డీస్ 2022"లో ఒకరిగా ఎంపికైన న్యూమెల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈవో శ్రీ ప్రదీప్ చంద్ర బెహరా, యష్ టెక్నాలజీస్, హైదరాబాద్‌కు చెందిన శ్రీ మార్కొండపట్నాయికుని గౌరీ ప్రసాద్‌ని అభినందిద్దాం. 2022 ఫిబ్రవరి 7 & 8 తేదీల్లో కాన్ఫరెన్స్ ఆసియా, మిడిల్ ఈస్ట్ మరియు ఆఫ్రికాలో అందిన 700 కంటే ఎక్కువ నామినేషన్ల నిష్పాక్షిక మూల్యాంకనం ఆధారంగా అవార్డు గ్రహీతలను ప్రకటించారు. అర్హులైన అవార్డుకు అభినందనలు. మీరు మన కుల సంఘంలో భాగమైనందుకు మేము చాలా సంతోషిస్తున్నాము.

శ్రీ మార్కొండపట్నాయికుని గౌరీ ప్రసాద్ మన శిష్టకరణం ఉద్యోగార్ధులకు సహాయం చేయడం కోసం తన విలువైన సమయాన్ని వెచ్చిస్తూ కెరీర్ హెల్ప్ వాట్సాప్ గ్రూప్‌ను నడుపుతున్నారని తెలిసి మేము గర్విస్తున్నాము.

న్యూమెల్ వద్ద, శ్రీ ప్రదీప్ చంద్ర బెహరా వినూత్నమైన మరియు భవిష్యత్ విధానంతో విలువను సృష్టించడం, వ్యూహరచన చేయడం, డిమాండ్‌ను సృష్టించడం ద్వారా వ్యాపారానికి ప్రభావవంతంగా తోడ్పాటు అందిస్తున్నారు.






## సకలకళావల్లభుడు లో శిష్టకరణాలు

"సకలకళావల్లభుడు" సినిమాకు సంగీత డైరెక్టర్ గా పనిచేసిన శ్రీ అజయ్ పట్నాయక్ మరియు అందులో నటించిన బాలగుడబ కి చెందిన శ్రీ త్యాడ విశ్వేశ్వరరావు (బుజ్జి) కి ఆల్ ది బెస్ట్ తెలియజేస్తూ సినిమా సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాం. వారిరువురికి అభినందనలు తెలుపుదాం.



# కీర్తి కిరీటాలు

## డా. భీమారావుకు M&ME అవార్డు

డాక్టర్ రఘుపాత్రుని భీమారావు స్ప్రింగర్ జర్నల్‌లో ప్రచురించబడిన ఉత్తమ పేపర్‌కి న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో IEI అధ్యక్షుడి నుండి మెటలర్జికల్ మరియు మెటీరియల్స్ ఇంజినీరింగ్ పతకాన్ని అందుకున్నారు.



## కరాటే లో బంగారు పతక విజేత చి. సాయి సిమ్రిత

శ్రీ బర్లి మోహన్ మురళీధర్ పట్నాయక్ గారి కుమార్తె చి. బర్లి సాయి సిమ్రిత, నిజి షోటోకన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా వారు 10 నుంచి 13 ఫిబ్రవరి 2022 వరకు విశాఖపట్నంలో నిర్వహించిన ఆసియన్ కరాటే ఛాంపియన్ షిప్ – 2022 పోటీలో బంగారుపతకం సాధించినందుకు 'లేఖ' అభినందనలు మరియు ఆశీస్సులు.



## నారంశెట్టి బాలసాహిత్యపీఠం వారిచే శిష్టకరణ రచయితలకు సన్మానం

విజయనగరం జిల్లా పార్వతీపురానికి చెందిన నారంశెట్టి బాలసాహిత్యపీఠం ఉత్తరాంధ్రవేదిక ఆధ్వర్యంలో 20-2-2022 నాడు జరిగిన కార్యక్రమంలో మన శిష్టకరణరచయిత శ్రీ బి వి పట్నాయక్ గారికి వారు రాసిన "రాజుగారి ఏడుగదులు" కథకు ప్రథమబహుమతి ప్రదానంచేస్తూ సన్మానించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

అలాగే, రాజాం రచయితల వేదిక సభ్యులు, కొత్తవలస ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కుదమ తిరుమలరావుకు నారంశెట్టి ఆత్మీయ సత్కారం జరిగింది. 'కవన' పుస్తకాన్ని ఆవిష్కరించగా, అందులో తిరుమలరావు కవిత చోటు దక్కించుకుంది. తిరుమలరావు రచించినవ్యాంధ్ర ఊపిరి- ఉత్తరాంధ్ర సిరి అను కవిత ఎంపిక కాగా, నిర్వాహకులు కవన కవితల సంకలనాన్ని బహూకరిస్తూ శాలువా, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు. తొలుత తిరుమలరావు తన కవితా గానంతో సభికుల ప్రశంసలు పొందారు.








## రెండు ఈవెంట్లలో బహుమతులు గెలుచుకున్న చి. సాయి రామ్ ఆకాష్

విజయవాడకు చెందిన స్వర్గీయ బలివాడ రామారావు పట్నాయక్ గారి మనవడు చి. బలివాడ వెంకట సాయి రామ్ ఆకాష్, విజయవాడలోని గొల్లపూడిలోని తన పాఠశాల అట్కిన్సన్ హైస్కూల్‌లో జరిగిన చదరంగం పోటీలో మొదటి బహుమతి మరియు క్రికెట్ పోటీలలో రెండవ బహుమతి రెండు ఈవెంట్‌లకు రెండు బహుమతులు అందుకున్నందుకు అభినందిద్దాం.

ఇతని కవల సోదరుడు చి బలివాడ వెంకట సాయి లక్ష్మణ్ అవినాష్ కూడా సాహిత్య పోటీలలో క్రమం తప్పకుండా బహుమతులు గెలుచుకుంటాడు.

ఈ ఇరువరి గర్వించదగ్గ కుమారుల గర్వించదగిన తండ్రి శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు, ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణం అసోసియేషన్ మొదటి ఉపాధ్యక్షులు.



## శ్రీ ప్రభాకర్ గారికి సత్కారం

మాతృభాషా దినోత్సవం సందర్భంగా 19.02.2022 నాడు, పబ్లిక్ లైబ్రరీ హాల్ విశాఖపట్నంలో సాహిత్యరంగం లో తెలుగు భాషకు ఎనలేని కృషిచేసిన సందర్భంగా బాలబాట మాసపత్రిక సంస్థవారు మన శిష్ఠకరణ ప్రముఖరచయిత శ్రీ శేఖర్మంత్రి ప్రభాకర్ గారిని గౌరవసత్కారం అందజేసిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు.



# కీర్తి కిరీటాలు

## శ్రీ వాసు పాలకమండలి సభ్యులు గా నియామకం

శ్రీ డబ్బీరు శ్రీనివాస రావు (వాసు), శ్రీకాకుళం 10-02-2022 ప్రభుత్వ ఆర్డర్ ద్వారా శ్రీ కూర్మనాథ స్వామి దేవస్థానం, శ్రీకూర్మం, పాలకమండలి సభ్యులు గ బోర్డు అఫ్ ట్రస్టీ లో నియమింపబడినందుకు 'లేఖ' అభినందనలు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ ధర్మాన ప్రసాద రావు గారు, శ్రీ అందవరపు సూరిబాబు గారు, ఎంతోమంది గౌరవ పెద్దలతో పాటు రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షులు శ్రీ పొలుమహంతి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ శ్రీ సింహగిరి పట్నాయక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ప్రభాకర్ దాసు, శ్రీమతి ప్రేమ పట్నాయక్, కలం స్నేహితులు వ్యవస్థాపకులు శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ డబ్బీరు గోవింద రావు గారు, శ్రీమతి అండ్ శ్రీ సదాశివుని లక్ష్మణావు గారు, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీమతి అండ్ శ్రీ బగ్గాం సుధాకర్ గారు, శ్రీ ఎంపీ తిరుపతి రావు, శ్రీ బలివాడ మల్లేశ్వర రావు, శ్రీ వివిఎస్ శర్మ, శ్రీ పెదపెంకి శ్రీరామ్, శ్రీ బెహరా రామచంద్రరావు, శ్రీ గోకుల్ విజయ్, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ క వి రమణ మూర్తి, శ్రీ సదాశివుని వెంకటేశ్వరరావు ... ఇంకా ఎందరో శిష్టకరణ ప్రముఖులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు, మిత్రులు, అభిమానులు మధ్య శ్రీ వాసు గారికి ఘనమైన వేద ఆశీర్వాద శుభాకాంక్షలు తెలియజేశారు.









## ఉత్తమ ఉద్యోగిగా శ్రీ సుధాకర్

శ్రీ శక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగులు సన్మాన కార్యక్రమం లో శ్రీ సుధాకర్ పట్నాయక్ కు సన్మానించడం జరిగింది. 'లేఖ' అభినందనలు.



## మునిసిపల్ కమిషనర్ సత్కారం

విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారి చేతులమీదుగా సత్కారం అందుకున్న మన శిష్టకరణ ప్రముఖులు, విశాఖపట్నం వాస్తవ్యులు, వ్యాపారవేత్త, సీతమ్మధార శిష్టకరణసంఘం అధ్యక్షులు అయిన శ్రీ తుంబలి ప్రసాదరావు గారు మరియు శ్రీమతి తుంబలి జానకీదేవి దంపతులు. వీరికి అభినందనలు



## తిరుమల రావుకు సత్కారం

రాజాం రచయితల వేదిక సభ్యులు శ్రీ కుదమ తిరుమలరావు, మాతృభాషోత్సవ సత్కారాలు పొందారు. విజయనగరంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన తెలుగు వెలుగులు కార్యక్రమ వేదికపై వీరు సన్మానాలు పొందారు. విజయనగరం తెలుగు భాషా పరిరక్షణ సమితి, మరియు కుసుమంచి ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో నిర్వాహక సంస్థల అధ్యక్షులు కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత శ్రీ బెలగాం భీమేశ్వర రావు, శ్రీ తిరుమలరావును ఘనంగా సన్మానించారు.



## చిత్రలేఖనం పోటీలో చి. రోహిత్ కు బహుమతి

రోహిత్ కుప్పిలి, ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ ముంబై (మహారాష్ట్ర) నుండి 2వ తరగతి చదువుతున్న 7 సంవత్సరాల వయస్సు గల అబ్బాయి, పాఠశాల నిర్వహించిన ఒలింపిక్ డే సందర్భంగా ఇంటర్ స్కూల్ డ్రాయింగ్ పోటీలో పాల్గొని తన సత్తా చాటి, 2వ స్థానం సాధించినందుకు రోహిత్‌ను 'లేఖ' అభినందిస్తోంది. అతను శ్రీమతి ఉష మరియు శ్రీ విజయసారథి కుప్పిలి గార్ల కుమారుడు. అతను శ్రీ మోహన్ రావు కుప్పిలి & శ్రీమతి. శశిరేఖ, శ్రీమతి పొత్తునూరు సుధా రమా & దివంగత శ్రీ పివిఎస్ పట్నాయక్ గార్ల మనుమడు.




## డా. ప్రావీణ్య పిహెచ్ సి స్పెషలిస్ట్ గా నియామకం

శ్రీ ఎస్.ఎం.వి. సత్యనారాయణ (స్టీల్ ప్లాంట్) గారి అమ్మాయి మరియు శ్రీ వైఎస్సార్ సిపి నాయకులు అయిన శ్రీ బెహరా భాస్కరరావు గారి పెద్ద కోడలు అయిన శ్రీమతి లక్ష్మీ ప్రావీణ్య విశాఖ జిల్లాలో వున్న 12 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కి స్పెషలిస్ట్ డాక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వము తో నియమితులైన సందర్భముగా ఆమెకు మరియు ఆమె కుటుంబ సభ్యులకు ఉక్కునగరం శిష్ట కరణం అసోసియేషన్ తరుపున శుభాకాంక్షలు తెలియచేశారు. ఆమె మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశిస్తూ మన కమ్యూనిటీకి ఆమె సహాయ సహకారాలు అందించాలని కోరారు. డా. ప్రావీణ్య కు "లేఖ'అభినందనలు.



## సంపాదకీయం

# మాటే మంత్రం

శిష్టకరణ బంధు, మిత్రులకు, హృదయ పూర్వక నమస్కారాలతో మీ లేఖ బృందం.

నేటి జీవిత సత్యం. మాటే మంత్రం. మాటే అనుబంధం,ఆత్మీయం!

మన శిష్టకరణాలు మంచి మాట కు, గురు బోధ కి పెట్టింది పేరు. శ్రీ గిడుగు వారికే విద్యా బోధన చేసిన జాతి మనది.. కానీ ఈ మధ్య కొన్ని మాటలు అనవసరము గా వింటున్నాము. ఈ సందర్భముగా, 'మాటే మంత్రం' అనే ఆలోచన వచ్చి , మీతో



పంచుకుంటున్నాను. ముఖ్యము గా నేటి యువతరం ఈ విషయాలు అర్థం చేసుకుని ఆచరిస్తే బాగుంటుంది.

నీళ్ళు ఇంటికి రాగానే మొట్టమొదట చేసే పని ఫిల్టర్ చేయడం. తరువాత ప్రస్తుత పరిస్థితులను బట్టి కాచి తాగాలి. అలానే పాలు రాగానే మరగ కాచి, ఉపయోగిస్తాము. లేకపోతే బాక్టీరియా ప్రభావం వలన పాలు విరిగి పోతాయి. అలానే అసహ్యం, అసూయ, కోపం, బాధ, అభద్రతా భావ ప్రదేశాలలోంచి వచ్చే మాటలు పెదవి దాటక ముందే మూల్యాంకనం చేయాలి, వడబోయాలి. ఇంకా చెప్పాలంటే ఇలాంటి సందర్భాలలో ఏం మాట్లాడకుండా మౌనంగా ఉంటే ఎంతో మంచిది. ఎందుకంటే మాటలకు మనసులను విరిచే శక్తి ఉంటుంది. పాలు విరిగితే నష్టమేమీ లేదు. ఇంకొక పేకెట్ కొనుక్కోవచ్చు. మనసు విరిగితే తిరిగి అతుక్కోదు, పైగా బంధం దూరమైపోతుంది. మనం మాట్లాడే మాటలు నడి వేసవిలో చిరుజల్లులు కురిసినట్లు ఉండాలి. కొందరు మాట్లాడితే కొట్టినట్లుంటుంది. మరి కొంత మంది మాట్లాడితే ఎదుటివారి మనసును తట్టినట్లుంటుంది. కొందరి మాటలు తేనెలొలికిస్తాయి. మరి కొందరి మాటలు మనసులో ముల్లుకులు దించుతాయి. మనసుని కలుషితంచేసే కోరికలే కాదు అనవసరంగా దొర్లే చిన్న మాట కూడా మనని బాహ్యముఖంచేసి శాంతిని దూరం చేస్తుంది.

అందుకే సాధకులు స్నేహితులు, బంధువులతో కూడా మితంగానే ఉండాలి. ఏదో ఒక గుర్తింపు కోరుకునే మనసుకు అనామకత్వాన్ని అలవాటు చేయాలి. సాత్వికత లేనివారి సహచర్యాన్ని, లౌకిక విషయాసక్తిని, సాధనకు సహకరించని పరిచయాలను తగ్గించుకోవాలి.

ప్రియమైన మాటలు ఎదుటివారి మనసులో సరిగమలు పలికిస్తాయి. ఒక్క మాట గుర్తుపెట్టుకోవాలి. మన నోటి నుండి వచ్చే మాట మన ఆధీనంలో ఉంటే, ప్రపంచమంతా మన ఆధీనంలో ఉంటుంది. ఏమంటారు.

"సర్వ శిష్టకరణ జన సుఖినోభవంతు:"

*జె.వి. చంద్రబాబు మరియు లేఖ బృందం*

## ముఖాముఖీ

# అధైర్యపడని ఒక మహిళ సమాజ సేవలో...

*కోల్‌కతాలో భర్త రైల్వే ఉద్యోగి. సాఫీగా సాగే జీవితం. ఆయన పిలుపు మేరకు పుట్టపర్తి స్వామి సత్యసాయి బాబాను దర్శించుకునేందుకు భర్త బయలుదేరాడు. అతను తిరిగి రాలేదు. ఆచూకీ తెలవలేదు. కానీ రమా సత్యా దేవి తన ఏకైక సంతానం కోసం సవాళ్లను ఎదుర్కోవాలని నిర్ణయించుకుంది. జీవితంలో జరిగిన సంఘటన ఆమెను సమాజ సేవ వైపు కూడా నడిపించింది. ఆమె మాటల్లో......*

***దయచేసి మా పాఠకులకు మీ పరిచయాన్ని తెలియజేయండి.***

మా నాన్న రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ మరియు మా స్వస్థలమైన పిఠాపురంలో స్థిరపడ్డారు.

ఇంటర్మీడియట్ వరకు పిఠాపురంలో చదివాను. ఖరగ్‌పూర్‌కు చెందిన డబ్బిరు శివ ప్రసాద్‌తో వివాహమై, నా భర్త కోల్‌కతాలో రైల్వే ఉద్యోగి కావడంతో కోల్‌కతాకు వెళ్లాను. నాకు డబ్బిరు కిషోర్ కుమార్ అనే కుమారుడు ఉన్నాడు.

***మీ జీవితంలో తుఫాన్ లాంటి సంఘటన ఉందని లేఖకు తెలిసింది. మీరు మాతో పంచుకోగలరా?***

పుట్టపర్తికి చెందిన స్వామి సత్యసాయి బాబా పిలుపు మేరకు నా భర్త మమ్మల్ని పిఠాపురంలోని మా తల్లిదండ్రుల ఇంట్లో దించి పుట్టపర్తికి వెళ్లారు. తిరిగి ఏనాడూ ఆయన ఇంటికి రాలేదు. మేము అతని కోసం చాలా వెతికాము, కానీ ఫలించలేదు. మా మామగారి కుటుంబం కూడా తమ వంతు ప్రయత్నం చేసింది. నా ఒడిలో ఒక చిన్న పిల్లవాడు ఉన్నాడు. నా స్వంత శక్తితో జీవించడం కోసం నా విద్యను కొనసాగించడం తప్ప నాకు వేరే మార్గం లేదు.

***సంకల్పం నుండి మీరు విజయాన్ని ఎలా చేరుకున్నారు?***

మా బావ గారైన స్వర్గీయ రమణ రావు గారు కూడా రైల్వేలో ఉన్నారు మరియు నాకు తన వంతు సహాయం చేసేవారు. నా గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడంలో నా స్నేహితురాలు లలిత నాకు సహాయం చేసింది. హిందీని ద్వితీయ భాషగా తీసుకున్నాను. సంగీతం కూడా నేర్చుకున్నాను. నేను కోల్‌కతా లో పశ్చిమ బెంగాల్ రైల్వేలో ప్రవేశ పరీక్ష రాసి, ఉద్యోగం సంపాదించాను మరియు నా భర్త పనిచేసిన అదే కార్యాలయంలో చేరాను. అది నేను జీవితంలో మరిచిపోలేని రోజు. నా జీవితాన్ని మలుపు తిప్పిన రోజు. హిమాలయాలతో సహా దేశం నలుమూలలకూ తిరిగాను. నా భర్త సిద్ధాశ్రమానికి వెళ్లాడని హిమాలయాలలోని ఒక సాధువు చెప్పాడు. నా బిడ్డకు మంచి చదువు చెప్పించాలని సూచించారు. నా కొడుకు కిషోర్ కోల్‌కతాలో చదువుకున్నాడు. అతని కుటుంబం దుర్గాపూర్‌లో స్థిరపడింది, అక్కడ అతను నీల్‌కమల్ ఫ్యాక్టరీలో హెచ్‌ఆర్ హెడ్‌గా పనిచేస్తున్నాడు. నేను 2017లో పదవీ విరమణ చేసి కోల్‌కతాలో స్థిరపడ్డాను.

***మీ జీవితం నుండి మీ సందేశం ఏమిటి?***

నేను నిరాశకు లేదా నిరుత్సాహానికి చోటు ఇవ్వనందున నా చేతిలో చిన్న పిల్లవాడితో నా జీవితంలో నా పోరాటం మార్గం కనుగొంది. నాకు మా మామగారి కుటుంబం, తోటి కోడళ్ళు బావగారు మరియు నా స్నేహితురాలు లలిత నుంచి సకాలంలో మద్దతు లభించింది. ఇదంతా దైవశక్తి.

***మీ కమ్యూనిటీ సేవల గురించి చెప్పండి***

చేసిన మేలుని మరిచిపోకూడదు. మదర్ థెరిస్సాను



**శ్రీమతి రమా సత్యా దేవి**

| | | |
|---|---|---|
| తండ్రి | : | కీ.శే. దశ మంత్రి సూర్యనారాయణ |
| తల్లి | : | కీ.శే. కామేశ్వరి దేవి |
| భర్త | : | డబ్బీరు శివ ప్రసాద్ |
| కొడుకు | : | డబ్బీరు కిషోర్ కుమార్ |

ఆదర్శంగా తీసుకున్నాను. నేను ఇతర బెంగాలీ మహిళలతో కలిసి ఛత్తీస్‌గఢ్‌కి వెళ్లి మన శిష్టకరణం మరియు ఇతర సంఘాలకు సామాజిక సేవ చేస్తున్నాను. ఏ ఐ పి ఎస్ కె, వనితా వేదిక, కలం స్నేహితులు, పాటల పల్లకి, కళాతోరణం, భక్తిగీతాలు, ప్రబోధాత్మక గీతాలలో పాల్గొని బహుమతులు అందుకున్నాను. వ్రతాలు, నోములు, వివిధ పండుగల విశిష్టత, ప్రకృతి గురించి వివరిస్తూ, వృద్ధాశ్రమాలు అవసరమా కాదా? అనే అంశాలపై రాస్తుంటాను. చాలా వేదికలు నుంచి, మా రైల్వే కార్యాలయం నుంచి ప్రశంసలందుకున్నాను.

***"లేఖ" పై మీ విలువైన వ్యాఖ్యలు***

యువతీ, యువకులు, సంఘటిత మార్గాన్ని చూపించాలనే తపనతో, సేవ నుండి ఎటువంటి రాబడిని ఆశించకుండా, కొంత సమయాన్ని కేటాయించి జ్ఞాన సంపద ఉన్నవారి నుండి కొంత సమాచారాన్ని సేకరించి మరియు సమాజ సభ్యులందరికీ తెలియజేయడం అనే సేవ నిజంగా ప్రశంసనీయమైనది. వారి లక్ష్యం "మానవజాతి సేవ దేవునికి సేవ"తో నా చేతులు కలపాలని కోరుకుంటున్నాను.

***ఆమె విధి వ్రాత ను ఎదురించి , ఆమె ఇప్పటికీ దేవుడిని నమ్ముతుంది మరియు అవసరమైన వారికి సేవ చేస్తుంది. ఆమె జీవితం నుండి మనం ప్రేరణ పొందవచ్చు. ప్రజలకు సేవ చేయాలనే ఆమె కోరికను కొనసాగించడానికి ఆమెకు మంచి ఆరోగ్యం మరియు శక్తిని ఇవ్వాలని లేఖ కోరుకుంటుంది.***

*ముఖాముఖీ - జె.వి.చంద్రబాబు*

*సంకలనం - మంత్రి నర్సింహా రావు*

# బహిరంగ వేదిక

## సెల్ ఫోన్ లు

సెల్ ఫోన్లు కమ్యూనికేషన్ యొక్క ముఖ్యమైన మార్గాలలో ఒకటి. ఇంటర్నెట్ తర్వాత ఇవి అత్యంత వేగవంతమైన కమ్యూనికేషన్ సాధనాలు. ఈ రోజుల్లో, విద్యార్థులతో సహా రిక్షా లాగే వ్యక్తి నుండి వ్యాపార దిగ్గజం వరకు ప్రతి ఒక్కరి చేతిలో సెల్ ఫోన్ని మనము చూడగలము. ఈ సెల్యులార్ ఫోన్‌లను మొబైల్ ఫోన్‌లు అని కూడా పిలుస్తారు, ఇవి చాలా ప్రయోజనాలను అందిస్తాయి, అదే సమయంలో కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి.

**ప్రయోజనాలు**

ఈ సెల్యులార్ ఫోన్‌ల యొక్క ప్రయోజనాలు కమ్యూనికేషన్ అంటే, మీకు దూరంగా ఉన్న లేదా మరొక రాష్ట్రంలో లేదా దేశంలో ఉన్న వ్యక్తితో మాట్లాడటం లేదా టెక్స్ట్ సందేశాలు, జోకులు, పాటలు మొదలైనవాటిని పంపవచ్చు. కొన్ని ఫోన్‌లలో స్మార్ట్ ఇంటర్నెట్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి, ఇది ప్రపంచం మొత్తంలో జరిగే ప్రతి సమాచారాన్ని తెలుసుకోవడానికి మనకు



సహాయపడుతుంది. ఇంటర్నెట్ ద్వారా నడిచే కొన్ని మెసెంజర్‌లు ఉన్నాయి, ఇవి వ్యక్తులు తమ ఫోటోగ్రాఫ్‌లు, వీడియోలు, పాటలు, ఆడియో వాయిస్‌లు మొదలైనవాటిని దూరంగా నివసిస్తున్న వారికి మరియు మీకు అత్యంత సన్నిహితంగా ఉండే వారికి సెకన్లలో పంపడంలో సహాయపడతాయి. వీటిలో ఆన్‌లైన్ షాపింగ్, ఫోన్‌లలో బిల్లులు చెల్లించడం, కంప్యూటర్‌లలో చేయగలిగే కొన్ని పనులు స్మార్ట్ ఫోన్‌లలో కూడా చేయవచ్చు.


ఈ సెల్యులార్ ఫోన్‌లు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి, కానీ వీటిలో నష్టాలు కూడా ఉన్నాయి, ఇవి ప్రమాదకరమైనవి మరియు ప్రతికూలంగా మనపై ప్రభావం చూపుతాయి.

**ప్రతికూలతలు**

సెల్యులార్ ఫోన్‌ల ద్వారా ఎక్కువసేపు మాట్లాడే వల్ల చాలా నష్టాలు ఉన్నాయి, మన మెదడుతో పాటు మన చెవులను కూడా దెబ్బతీస్తుంది మరియు ఇది మన నరాలను కూడా ఇబ్బంది పెట్టవచ్చు. సెల్‌ఫోన్‌ల నెట్‌వర్క్ టవర్‌ల వల్ల చాలా మంది చర్మవ్యాధుల బారిన పడి క్యాన్సర్‌కు గురవుతున్నారు మరియు నెట్‌వర్క్ టవర్‌ల నుండి విడుదలయ్యే కిరణాల ద్వారా చాలా పిచ్చుకలు రోజురోజుకు చనిపోతున్నాయి మరియు అంతరించిపోతున్నాయి. కొంతమంది వ్యక్తులు ఉపయోగించే బ్లూటూత్ పరికరాల కారణంగా కూడా మంచివి కావు, ఎందుకంటే ఈ పరికరాల ద్వారా నెట్‌వర్క్ టవర్‌ల నుండి వచ్చే రేడియేషన్‌లు మన చెవులు మరియు మన మెదడుపై ప్రభావం చూపుతాయి. ఇప్పుడు స్మార్ట్ ఫోన్‌లకు చాలా డిమాండ్ ఉంది; ప్రజలు ఎక్కువగా స్మార్ట్ ఫోన్‌లను ఇష్టపడుతున్నారు, అయితే సాధారణ ఫోన్‌లతో పోలిస్తే ఇవి చాలా ప్రమాదకరమైనవి. రేడియేషన్‌లు మన చర్మాన్ని నేరుగా తగులుతున్నందున, టచ్ స్క్రీన్‌ల ద్వారా ప్రజలు ఎముక క్యాన్సర్‌ను పొందవచ్చు.

కాబట్టి, వ్యక్తులు అందరూ దయచేసి ఫోన్‌లను ఉపయోగకరమైన ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించండి లేదా మీరు దానికి ప్రభావితమవుతారు,అనారోగ్యం పొందుతారు.

*-డి. శిల్ప, ఢిల్లీ*



*శ్రీమతి డి శిల్ప గారు ఖరగ్ పూర్,పశ్చిమ బెంగాల్ కి చెందిన శ్రీ దసుమంతరావు కె ఎస్ మహంతి & శ్రీమతి డి. అనురాధ గార్ల కుమార్తె. ఆమె ఇటీవలే ఢిల్లీలోని శ్రీ పి. శైలేంద్రరావు గారిని వివాహం చేసుకుని రాయపూర్ కు చెందిన శ్రీ పి.రామ్మోహన్ రావు & శ్రీమతి పి.త్రివేణి రావు గారి దంపతులకు కోడలు అయ్యారు.*

## ప్రార్థన అందం

ప్రతి ఒక్కరి జీవితంలో ప్రార్థన చాలా ముఖ్యమైనది మరియు చాలా సాధారణ విషయం. నాస్తికుడికి ఇది అసంబద్ధంగా అనిపించవచ్చు కానీ ఈ భూమిపై ప్రతి జీవి ప్రార్థిస్తుంది. కొందరు దీనిని విష్ అని పిలుస్తారు, కొందరు దీనిని కోరిక అని అంటారు మరియు కొందరు దీనికి ప్రార్థన అని పేరు పెట్టారు.

ప్రార్థన అంటే చేతులు కలపడం మరియు భగవంతుడు అందరినీ అనుగ్రహించమని కోరికల జాబితా రాయడం కాదు. ప్రార్థన అంటే కృతజ్ఞత. ఇది కృతజ్ఞతతో కూడిన పదం. ఇది కోరిక యొక్క వ్యక్తీకరణ. ఇది మన ఆలోచనలు మరియు ఆలోచన ప్రక్రియను పునరుద్ధరించడానికి ఒక సంజ్ఞ.

ప్రతి జీవికి ప్రార్థన మార్గం ఉంది. ప్రార్థన అంటే ఎప్పుడూ సుదీర్ఘమైన శ్లోకాలు మరియు గ్రంథాల సారాంశం తెలియక జపించడం అని కాదు.

ప్రార్థన చిరునవ్వు కావచ్చు, ప్రార్థన మౌనం కూడా కావచ్చు. చిరునవ్వులో మనం సానుకూల శక్తిని ఉత్పత్తి చేయడం ద్వారా ఇతరులను కోరుకుంటాము మరియు మౌనంగా మన అంతర్గత శక్తిని అన్వేషించవచ్చు.

కాబట్టి చిరునవ్వు అయినా, మౌనం అయినా లేదా శ్లోకాల కీర్తన అయినా ఈ అందమైన జీవితాన్ని మనకు అందించినందుకు ఈ విశ్వానికి ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలుపుతూ జీవితమంతా చిరునవ్వులను పంచడంలో మాకు సహాయపడండి.

అది ప్రార్థన యొక్క అందం.

*-ఉదయ శ్రీ పక్కి,*
*లా ఆఫీసర్, ఎపిన్ఆర్డీసీ,*
*విశాఖపట్నం.*



# ఆలంబన క్షేత్రం

## రూ. 1,33,300/- విరాళం ఇచ్చిన శ్రీ డబ్బీరు వాసు

శ్రీకూర్మం దేవస్థానంలో త్వరలో ప్రారంభం కానున్న నిత్యాన్నదానం కార్యక్రమానికి శ్రీకాకుళం నగరానికి చెందిన శ్రీ డబ్బీరు వాసుదేవరావు రూ. 1,33,300/- విరాళం అందచేశారు. వీరితో పాటు శ్రీ కోణార్క్ శ్రీను రూ. 50,000/-, ఎస్ఆర్ షాపింగ్‌మాల్ అధినేత శ్రీ గోపినాథ్ రెడ్డి రూ. 50.000/- లను శ్రీకాకుళం ఎమ్మెల్యే శ్రీ ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా క్యాంప్ కార్యాలయంలో ఆలయ ఈవో శ్రీ ఎస్. విజయ్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీ అంబటి నిర్మలా శ్రీనివాస్, శ్రీ బరాటం రామశేషు, ఋషి పాల్గొన్నారు.



## భారత్ నిధి ఫౌండేషన్ వారి సహాయం

భారత నిధి ఫౌండేషన్ ట్రస్ట్, విశాఖపట్నం వ్యవస్థాపక చైర్మన్ శ్రీ DSV గోపీకృష్ణ, ఒక పేద పారిశ్రామికవేత్త శ్రీ సయ్యద్ నాగూర్ బాబుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి రూ. 2.50 లక్షల బ్యాంకు రుణం ఏర్పాటు చేయడంలో సహాయం చేయడంతోపాటు, మార్జిన్ మనీ కొరకు ఫౌండేషన్ నుండి రూ. 20,000/- మంజూరు చేయడంలో సహాయం చేసారు. అతను రుణ బాధ్యతలను పూర్తి చేసిన తర్వాత నెలవారీ రూ. 10,000/- నిలుపుకోగలడు. భారత నిధి ఫౌండేషన్ గత సంవత్సరం 20 మంది సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు సహాయం చేసింది ఈ ఆర్థిక సంవత్సరంలో మరింత మందికి సహాయం చేయనుంది.



## వృద్ధాశ్రమం కు విరాళం

21-2-2022 మన శిష్టకరణప్రముఖులు, విశ్రాంత తహశీల్దారుగారు, విశాఖపట్నం వాస్తవ్యులు, సేవాతత్పరులు అయిన డాక్టర్ లయన్ శివాజీ పట్నాయక్ (పొట్నూరు సింహాచలం పట్నాయక్) గారు వారి సతీమణి సమేతంగా విశాఖపట్నంలో గల వానప్రస్థ వృద్ధాశ్రమం ను సందర్శించి అక్కడివారితో గడిపి ఆశ్రమవాసులకు బియ్యం, ఆయిల్, దుంపలు, గోధుమ పిండి, ఇడ్లీ రవ్వ, బిస్కెట్లు వగైరాలు విరాళం గా అందజేసి పెద్దల వృద్ధుల ఆశీస్సులను పొందారు. ఆశ్రమ నిర్వాహకులు వీరి ఉదారస్వభావానికి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



## శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ వారి 9వ ఈవెంట్ విజయవంతం

శ్రీకాకుళం, సిగిడి వీధిలో శ్రీ కుప్పిలి నరేంద్ర రావు పట్నాయిక్ మోకాళ్ల నొప్పుల కారణంగా నరాలు స్తంభించిపోవడం వల్ల, నిలబడలేక మంచం పట్టారు. అతని డ్యూటీకి హాజరు కాలేక ఉద్యోగానికి రాజీనామా చేసారు. ఆయన పూర్తిగా మంచాన పడిపోవడంతో వారి భార్య కూడా తనని చూసుకోవడానికి తన ఉద్యోగానికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఇల్లు లేరు. అద్దె ఇంటిలో నివాసముంటున్నారు. విషయం తెలుసుకు న్న శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ వాట్స్ అప్ గ్రూపు ద్వారా రూ. 28,000/- ను గ్రూపు సభ్యుల ద్వారా అందిన అమౌంట్ ను గ్రూప్ సభ్యుల సమక్షంలో ఆదివారం (13/02/22) అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శ్రీ పక్కి ఉమా మహేశ్వరరావు, బలివాడ వెంకట శ్యామ్ ప్రసన్న కుమార్ గారు, డబ్బీరు గోవిందరావు గారు, బలివాడ లక్ష్మి, త్యాడ ప్రసాద్, వాండ్రంగి తిరుమలరావు, బి. జోగా రావు, బలివాడ సత్యారావు, పెదపెంకి శ్రీరామ్ కుమార్, రఘుపాత్రుని భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ 9 వ ఈవెంట్ ను ఇంతటితో ముగించడమయినది.



## శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ 10వ ఈవెంట్

శ్రీకాకుళం జిల్లా ఇలిసిపురం పరాంకుశం కాలనీలో నివాసం ఉంటున్నమన బంధువు వాడాడ వైకుంఠరావు గారు (Ph 9298108626 ) గత ఏడాది అక్టోబర్ నెలలో నాగావళి వంతెన పై సైకిల్ మీద వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురి అయ్యారు. కుడి తుంటి ఎముక, కుడి చెయ్యి విరిగిపోయాయి. కుడి బుజం బాల్ అరిగిపోయింది. దీంతో హాస్పిటల్ గురి అయ్యి చికిత్స అనంతరం ఇంటికి చేరినా కదల్లేని స్థితిలో మంచానికే పరిమిత మయ్యారు. భార్య, ఇద్దరు కుమార్తెలతో జీవనం సాగిస్తున్న ఈ కుటుంబానికి ప్రస్తుతం సంపాదన ఏమి లేదు. కుటుంబం నడవడం కష్టం గా ఉండి మన శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సహాయాన్ని ఆశిస్తున్నారు. గ్రూప్ లో వున్నప్రతి బంధువు తమ కు తోచిన సహాయాన్ని అందించినట్లయితే ఒక కుటుంబానికి మనం చేయూత ఇచ్చేవాళ్ళం అవుతాం. మా వంతుగా ఉమా మహేశ్వర రావు



పక్కి, శ్రీమతి సంజుక్త పట్నాయక్ విరాళం చేసాము. ఇంకా ఎవ్వరయినా ఆర్థిక సహాయాన్ని అందించే వారు. ఫోన్ పే ఆర్ గూగుల్ పే 9392234863 (ఉమా మహేశ్వర రావు పక్కి) కి చెయ్యగలరు.

ఇట్లు నమస్కరములతో

*- అడ్మిన్స్*

## విరాళాలు సేకరించి అందచేసిన యువత

శ్రీకాకుళానికి చెందిన సహాయశీలి, నిస్వార్థ కులభిమాని అయిన వైకుంఠ రావు గారి పరిస్థితి ని శ్రీ పెదపెంకి శ్రీరామ్ గారు పత్రికలలో ప్రచురించగా ఆ పేపర్ క్లిప్పింగ్స్ ని శ్రీమతి డబీరు వసంత గారు శిష్టకరణం యువత కు పంపించి మనవంతుగా సహాయం చేద్దాం అని కోరగానే శిష్టకరణం యువత అధ్యక్షుడు శ్రీ మానాపురం సురేష్ గారి పిలుపు మేరకు శిష్టకరణం కులస్థులు తమలోని సేవాగుణం మరియు ఔదార్యం తో మనసులు చలించి విరాళాలు పంపించారు. ఆ మొత్తాన్ని 15000 రూపాయలు వైకుంఠ రావు గారికి అందించడం జరిగింది. కనీసం మంచం మీద నుండి లేవలేని వారి పరిస్థితి చూడగానే హృదయాలు ద్రవించాయి. వారికి ఆర్థిక సహాయం తో పాటు మానసిక స్థైర్యాన్ని ఇచ్చి, వారి కుటుంబ పరిస్థితులు అన్నిటినీ తెలుసుకున్నాం. ఇకమీదట శిష్టకరణం యువత కూడా వారికి చేదోడు వాదోడు గా ఉంటుంది అని ఎప్పుడైనా ఏ అవసరం వచ్చినా మమ్మల్ని సంప్రదించండి అని చెప్పినపుడు వారి ముఖం లో విరిసిన ఆనందం జన్మలో మరువలేనిది. ఇటువంటి సదవకాశాన్ని ఇచ్చిన జగన్మాత కు, శిష్టకరణం కులస్తులకు, యువత సభ్యుల కు, ధన్యవాదాలు.

*- రాజేష్ బెహారా*



# ఆలంబన క్షేత్రం

## భక్తులకు ఆదిత్య వాకర్స్ క్లబ్ మజ్జిగ వితరణ

సేవే పరమావధిగా నిరంతరం తలచే మన శిష్టకరణ నాయకులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు మరియు ఆదిత్యా వాకర్స్ క్లబ్, శ్రీకాకుళం గౌరవాధ్యక్షులు అయిన శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారి ఆధ్వర్యంలో 8-2-2022 జయవారం నాడు రథసప్తమి పర్వదినాన అరసవల్లి శ్రీ శ్రీ శ్రీ సూర్యనారాయణ స్వామివారి గుడిని దర్శించుకునే అశేష భక్తులకు, గుడిదగ్గరలోనే ఆదిత్యావాకర్స్ క్లబ్ వారి సహకారంతో అందరికీ చల్లని మజ్జిగను అందజేసే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారు స్వయంగా పాల్గొని భక్తులకు మజ్జిగ అందజేశారు. మరొక శిష్టకరణ సేవాతత్పరులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందుండే వారయిన మన కలం స్నేహితులు అడ్మిన్ శ్రీ బలివాడ సత్యారావు గారు కూడా విచ్చేసి అభినందనలు తెలియజేశారు.

వీరి సేవా భావానికి అభినందనలు తెలియజేద్దాం.

## వైద్య సహాయానికి అభ్యర్థన

అందరికి నమస్కారం!

నాపేరు యెలుమంతి శ్రీనివాస రావు, నాకు ఎవ్వరు లేకపోవడంతో నా అన్నయ్యగారి అబ్బాయినే నా కొడుకుగా పెంచుకుంటున్నాను. పేరు యెలుమంతి లోకేష్. మాది విజయనగరం జిల్లా, పార్వతీపురం లో చిన్న పల్లెటూరు (కొత్త పట్నం MR నగరం) మేము ఎంతో గౌరవంగా బ్రతుకుతున్న కుటుంబం.

జనవరి నెలలో మా అబ్బాయికి భయంకరమైన ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ గుద్ది ఆ ట్రాక్టర్ కు వున్న వ్యవసాయం కు సంబందించిన బ్లేడ్లు కుడి కాలుని పూర్తిగా కట్ చేసి శరీరాన్నుండి వేరు చేసేసింది. అతనిని వైజాగ్ KGH లో జాయిన్ చేసాము ట్రీట్మెంట్ జరుగుతుంది. ఇప్పటి వరకు లక్షాయాభైవేలు ఖర్చు పెట్టాము. కాని వాడు కూర్చోడానికి శరీరభాగం లేదు. దాని కోసం Amputee Surgery చేయాలన్నారు. దానికి దాదాపుగా 40 లక్షలు అవుతుందని చెప్పారు. అందరిని అడగగా కొందరు మిత్రులు ఫండ్ రైజ్ ద్వారా రిక్వెస్ట్ చేయమన్నారు.

ప్రాణాలతో ఉన్నాడని ఆనంద పడాలో లేదా వాడి జీవితం ఇలా అయిపోయింది అని బాధపడాలో తెలియక అభిమానాన్ని చంపుకొని చేతులు జోడించి అడుగుతున్నాను.

మీరు ఈ క్రింది ఈయబడిన నెంబర్ ద్వారా సహాయం చేస్తే ఆ డబ్బులు మాకు సహాయపడతాయ్. మీ సహాయం ఈ క్రింది నెంబర్ కు Phone Pay గాని Google Pay ద్వారా గాని అందించగలరు

Phone Pay & Google Pay no.: 9912517902 (Lokesh Yelumanti)

మీరు ఈ సందేశాన్ని తెలిసిన మిత్రులందరితో పంచుకోమని కోరుకుంటున్నాను.

మీకు ఎటువంటి సమాచారం కావాలాన్నా ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేయగలరు.

Phone number: +91-9866386019 (శ్రీనివాస్)

దయచేసి మీకు తోచినంత సహాయం చేయండి.

*- యెలుమంతి శ్రీనివాసరావు*

## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :
Ge.kravi@gmail.com
లేదా 9652233372.

దయచేసి దీని గురుంచి అందరికి చెప్పి, యోగ్యమైన

## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## బిసి విదేశీ విద్య పథకం -2022

మహాత్మజ్యోతిబాపూలె బీసీ విదేశీవిద్య పథకం 2022 జనవరి సీజన్ (స్ప్రింగ్) ప్రవేశాలకు అర్హులైన బీసీ, ఈబీసీ విద్యార్థుల నుంచి బీసీ సంక్షేమశాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్, వ్యవసాయం, వైద్య, నర్సింగ్, సోషల్ సైన్సెస్ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసి విదేశాల్లో పీజీ చేసేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు మార్చి 31-2022లోగా దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. ఇప్పటికే విదేశీ యూనివర్సిటీల నుంచి వీసాలు, ఐ-20, సీవోఈ పొందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు తెలంగాణ ఈ-పాస్ వెబ్‌సైట్ సందర్శించాలన్నారు

మన శిష్ట కరణం సమాజ విద్యార్థులు కూడా అర్హులే... గమనించగలరు.

డబ్బీరు కృష్ణ రావు శిష్టకరణం -శిష్టకరణ సంక్షేమ సంఘం, హైదరాబాద్

## సేవా రత్న మూర్తి కి ఆంధ్ర లెజెండ్ సేవా పురస్కారం

మార్చి 16 న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని "ఆదరణ వెల్ఫేర్ సొసైటీ" చైర్మన్ మరియు సి.ఇ.ఓ. గొట్టిముక్కల చెన్నకేశవులు, విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన తెలుగు వెలుగు సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పక్కి రవిశేఖర సత్యనారాయణ మూర్తి కి ఆంధ్ర లెజెండ్ సేవా పురస్కారం అవార్డు అందించనున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవార్డును మార్చి 20వ తేదీ మార్కాపురంలో జరగబోయే సభలో అందజేయబోతున్నట్లు తెలియజేశారు. వీరు ముందు ముందు కూడా ఇలాంటి అవార్డులు పొందాలని ఆ సంస్థ సభ్యులు, ప్రజాసేవలో మనం, సేవా కుటుంబ సభ్యులు అందరూ అభినందనలు తెలిపారు.




## తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి సమావేశం

25.02.22న, హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బి.సి. సమాఖ్య ప్రజాసంఘాల సమితి వారు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర శిష్టకరణం సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ శేఖరమంత్రి త్రినాధ స్వామిని తెలంగాణ బి.సి.సమాఖ్య ప్రజాసంఘాల సమితి కి సలహాదారుగా నియమించి గౌరవించారు.

లేఖ బృందం తరపున అభినందనలు.





*వాణిజ్య ప్రకటనలు*






# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## "పద్మశ్రీ" చిత్ర బృందం కు నన్ మూర్తి సత్కారం

ఎస్. ఎస్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్. ఎస్. పట్నాయక్ రచన, దర్శకత్వంలో కామెడీ బేస్డ్ యాక్షన్ ఓరియెంటెడ్, హారర్ గ్రాఫికల్ మూవీ "పద్మ శ్రీ". జనవరి 22న రిలీజ్ అయి విజయవంతంగా. రెండు వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖపట్నం శ్రీకాంతి థియేటర్ కి చిత్ర రచయిత, దర్శకులు, హీరో ఎస్ఎస్ పట్నాయక్, ఐటమ్ సాంగ్ హీరోయిన్ నవిత, సమర్పకులు బేతా శ్రీనివాస్ రాజు గారి తో పాటు ఇతర చిత్ర బృందం మార్నింగ్ షో కి హాజర య్యారు. వీరికి థియేటర్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ సోషల్ మీడియా చైర్మన్ నన్ మూర్తి, విశాఖపట్టానికి చెందిన నటులు రవితేజ, ఏ ఎం ప్రసాద్, ఎం కిషోర్ శాలువా పుష్ప గుచ్చాలు ఇచ్చి చిత్రబృందానికి సన్మానించారు. వీరితో పాటు పలువురు స్థానిక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు పద్మశ్రీ దర్శక నిర్మాతలకు అభినందించారు. ఈ సందర్భంగా నన్ మూర్తి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువత తో నిర్మించిన ఈ చిత్రం మంచి ప్రేక్షక ఆదరణ పొందుతోందని అన్నారు. ఎస్ ఎస్ పట్నాయక్ ఉత్తరాంధ్ర వ్యక్తిగా తన నటనా ప్రతిభను, దర్శక ప్రతిభను నిరూపించుకున్నారని అన్నారు. యువతరానికి మంచి సందేశాన్ని ఇచ్చే ఈ చిత్రం హర్రర్, కామెడీ కలబోసి చిత్రీకరించడం దర్శకుని ప్రతిభకు నిదర్శనం అని నన్ మూర్తి పేర్కొన్నారు.

## బి. సి. మంత్రి తో కార్పొరేషన్ ఛైర్పర్సన్ సమావేశం

విశాఖపట్నం విచ్చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ శ్రీనివాస వేణు గోపాల్ గారితో చైర్ పర్సన్ గారు బీసీ కుల సామాజిక సమస్యలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో ఉన్న శిష్టకరణాలు సామాజిక వర్గానికి సంబంధించి కొన్ని కీలక సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి గారు సానుకూలంగా స్పందించి బీసీ కుల సామాజిక సమస్యల సత్వర పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ చైర్పర్సన్ పిల్ల సుజాత గారు, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు గారు, గవర కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్ రావు గారు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది శిష్టకరణం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్. ఎన్. కె. మహంతి గారు, జయతి శశిధర్ పట్నాయక్ గారు, వరలక్ష్మి గారు, పిల్ల సత్యనారాయణ గారు, పిల్లి నూకరాజు గారు తదితర బిసి నాయకులు పాల్గొన్నారు



## ప్రజాతార క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాతార పత్రిక క్యాలెండరు ను రాష్ట్ర బి. సి. కమిషన్ సభ్యులు శ్రీ పక్కి దివాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాతార పత్రిక ద్వారా సమాజ హితమైన వార్తా కథనాలు ప్రచురిస్తూ, ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ అధ్యక్షులు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది శ్రీ ఎస్. ఎన్. కే. మహంతి గారు మాట్లాడుతూ ప్రజాతార పత్రిక ప్రజల పత్రిక గా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజాతార మరియు అధిష్ఠానమ్ తెలుగు న్యూస్ పేపర్ ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ యువశక్తి అధ్యక్షులు వప్పంగి నాగేంద్ర రావు గారు, సీనియర్ జర్నలిస్ట్ డి. హరనాథ్ గారు పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ కార్యక్రమాలు

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీ పోలుమహంతి జగన్మోహన్ రావు ఆదర్వ్యం లో శ్రీకాకుళం జిల్లా శాఖ ఈ దిగువ కార్యక్రమాలు చేపట్టడం జరిగినది.

1) శ్రీకాకుళం జిల్లా శాఖ వారు సి. వి. నాగ జ్యోతి వెల్ఫేర్ అండ్ సర్వీస్ సొసైటీ వారి సౌజన్యంతో శ్రీకాకుళం పట్టణం మరియు పరిసర ప్రాంతాల నందు యాచకులకు, పేద ప్రజలకు 100 భోజన ప్యాకెట్లును పంచడం జరిగినది.

2) జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూనియర్, యూత్ రెడ్ క్రాస్ డ్రైవ్ లో భాగముగా జె ఆర్ సి విద్యార్థుల సభ్యత్వం నమోదు చేసికొన్నారు.

3) వన్ మిలియన్ గ్రూపింగ్ కార్యక్రమం లో భాగముగా గురజాడ కాలేజీ, మునసబుపేట లో 225 మందికి గ్రూపింగ్ టెస్ట్ చేసి, వారి యొక్క గ్రూప్ చెప్పడం జరిగింది. కృష్ణంరాజు, టెక్నీషియన్స్, రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

4) ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉమెన్స్ డిగ్రీ కలేజీ లో వరల్డ్ కాన్సర్ డే పై అవగాహనా కార్యక్రమం జరిగింది. గుట్కా, ఖైని కాన్సర్ కారకాలు అని, మనోధైర్యమే క్యాన్సర్ కి మందు అని, రొమ్ము, గుండె, ఊపిరితిత్తులు పై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజా చైతన్య మే క్యాన్సర్ నివారణ మార్గాలలో ఒకటని జిల్లా చైర్మన్ పి. జగన్మోహనరావు గారు తెలియజేసారు.

5) నాలుగు రోజుల సీనియర్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ శాంతా కళ్యాణ్ అనురాగ నిలయం లో జిల్లా చైర్మన్ శ్రీ పి. జగన్మోహనరావు గారి సమక్షంలో ప్రారంభించడం జరిగింది.

6) శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ మరియు న్యూసెంట్రల్ స్కూలు వ్యవస్థాపకులు అయిన మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ పోలుమహంతి జగన్మోహనరావు గారి ఆధ్వర్యంలో మెగా రక్తదానశిబిరం ఈ రోజు 27-2-2022 ఆదివారం నాడు ఏర్పాటుచేయబడినది.







## దేవాదాయ శాఖామాత్యులుకు శిష్టకరణ సన్మానం

18-2-2022 శుక్రవారం నాడు కృష్ణా జిల్లా శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గుమ్మ ఉమాశంకర్ పట్నాయక్, ప్రధాన కార్యదర్శి & రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ మర్యాద పూర్వకంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు గారిని విజయవాడలో గల వారి స్వగృహంలో కలవడం జరిగింది. వారికి కృష్ణాజిల్లా శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగినది. కృష్ణాజిల్లా శిష్టకరణం సంఘం వారికి 'లేఖ' అభినందనలు తెలియజేద్దాం.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శ్రీ దివాకర్ మాతృమూర్తి కి ఘనంగా నివాళి

తేదీ 24.02.2022 మర్రిపాలెం, కరాసా బంగారమ్మ దుర్గాలమ్మ టెంపుల్ దరి ఫంక్షన్ హాల్లో ఈ మధ్య పరమపదించిన శ్రీమతి పక్కి లక్ష్మీబాయి (రాష్ట్ర శిష్టకరణ బీసీ కమిషన్ సభ్యులు శ్రీ పక్కి దివాకర్ గారి మాతృమూర్తి) గారి దశ-దిన కార్యక్రమమునకు హాజరైన పలువురు ప్రముఖులు, సన్నిహితులు హాజరై శ్రీ పక్కి దివాకర్ గారిని పరామర్శించి కీ శే పక్కి లక్ష్మీ బాయిగారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖుల్లో రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు, కార్మిక నాయకులు శ్రీ మంత్రి రాజశేఖర్. వైఎస్ఆర్సిపి నాయకులు నగర డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ శ్రీధర్ గారు, రాష్ట్రశిష్టకరణ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సదాశివుని కృష్ణ , రాష్ట్ర ఓ బీసీ కన్వీనర్ శ్రీ సింహగిరి పట్నాయక్, శ్రీ సదాశివుని బాబు రావు , శ్రీ పి ఎన్ మూర్తి పట్నాయక్, శ్రీమతి కూరాడ పావని, శ్రీ బాసూరి శ్రీనివాస్, శ్రీ బలివాడ హరిబాబు, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎంపీ గౌరీశ్వర రావు , శ్రీ వాండ్రంగి వెంకటేష్ , శ్రీకాకుళం నుంచి శ్రీ రఘు, విశాఖపట్నం నుంచి శ్రీ మానాపురం తిలక్, శ్రీ హరినాథ్ , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.



## "కథ కోసం కాలి నడక" కు మూడేళ్ళు

మూడేళ్ళ క్రితం విజయనగరం నుండి శ్రీకాకుళం వరకూ తాము చేపట్టిన ఒకచారిత్రాత్మక ఘట్టమైన "కథ కోసం కాలి నడక", ఈరోజు (8/2/22) మూడేళ్ళు పూర్తిచేసుకుందని, కాలినడకలో పాల్గొన్న రాజాం రచయితల వేదిక సభ్యులు, ఉపాధ్యాయులు, రచయిత, గాయకులైన కుదమ తిరుమలరావు తెలిపారు.

తొలికథగా చెప్పుకుంటున్న దిద్దుబాటు రచయిత గురజాడ అప్పారావు కనుక, విజయనగరం గురజాడ గృహం నుండి ఈ "కథ కోసం కాలి నడక" ను ప్రారంభించామని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జానపదకళల సాంస్కృతిక సమితి పూర్వ అధ్యక్షులు దీర్ఘాశి విజయభాస్కర్ చే విజయనగరం గురజాడ గృహం వద్ద ప్రారంభమై, లక్షన్నరకు పైగా కథలను కాళీపట్నం రామారావు నిక్షిప్తం చేసిన కథానిలయం ఉన్న చోటు శ్రీకాకుళం వరకూ ఈ కాలినడకను చేపట్టామని తిరుమలరావు తెలిపారు.

మూడేళ్ళ క్రితం ఫిబ్రవరి 8న, ఇదేరోజున కథానిలయం 22 వసంతాలు పూర్తి చేసుకోగా, తమ 79 కిలోమీటర్ల కాలినడకనే వార్షికోత్సవ కానుకగా కాళీపట్నం రామారావు గారి సమక్షంలో బహూకరించామని ఆయన అన్నారు.

విద్యావంతులు, యువత, కథలు రచించాలనీ, కథలు చదవాలనీ, కథలు చెప్పాలనీ, కథలు వినాలనీ, కథలందుగల విలువలకు కట్టుబడి కృషిచేయాలని, కథాసాహిత్యాన్ని మరింత మెరుగుపర్చాలనీ ఈసందర్భంగా తిరుమలరావు అన్నారు.




## బిసి-ఏ కొరకు విన్నపం

శిష్టకరణాలను బీసీ-ఏలో చేర్చించాలని ఆ సంఘ నాయకులు కోరారు. ఈ మేరకు గౌరవ ఎమ్మెల్సీ శ్రీమతి వరుదు కల్యాణి గారిని శ్రీకాకుళం నగరంలోని ఆమె నివాసంలో శుక్రవారం 25-2-2022 నాడు కలిసి విన్నవించారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి దృష్టికి సమస్యలను తీసుకెళ్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్రఅధ్యక్షుడు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, శిష్టకరణ ఓబీసీ సాధనసమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీ మురహరిరావు సింహగిరి పట్నాయక్ గారు, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సదాశివుని కృష్ణ గారు మరియు విశ్రాంత ఎంపీడీవో శ్రీ డబ్బీరు వెంకటరఘు గారు తదితరులు పాల్గొన్నారు.



## వాడ్రంగి లో శ్రీ గురప్ప సంబరాలు

శ్రీకాకుళం జిల్లా వాండ్రంగి గ్రామంలో శిష్టకరణాల వీధిలో శ్రీ శ్రీ శ్రీ గురప్ప దేవుని సంబరాలు 24/2 న సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం 9.30గంటల వరకు కొన సాగాయి. ఏడేళ్ల విరామం తరువాత ఈ ఉత్సవాలు ప్రారంభం కావడం విశేషం. దీంతో వివిధ ప్రాంతాలనుంచి భక్తులు ఉత్సాహంగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పాల్గొన్నారు. వందేళ్ల కితం దివంగత అప్పన్న సిద్ధాంతి గారికి ఈశ్వరుని అంశతో గురప్ప దేవుడు స్వప్నంలో కనిపించి ప్రతి ఏటా మహాశివరాత్రికి ముందుగా వచ్చే గురువారం తన ఉత్సవాలు జరుపుకోవాలని ఆదేశించారు. అప్పన్న సిద్ధాంతి ఉత్తరాంధ్ర జిల్లాల స్థాయిలో విజయనగర రాజులు నిర్వహించిన జ్యోతిష పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. బంగారు కంకణాలను బహుమతిగా పొందారు. తొలిసారిగా ఈ ఉత్సవాలను అప్పన్న సిద్ధాంతి, వారి సతీమణి శాంతమ్మ నిర్వహించారు. అప్పన్న సిద్ధాంతి కుమారుడు అప్పలనరసయ్య, నారాయణ మాస్టారు, గురుమూర్తి ఈ పండగను ఉమ్మడిగా జరిపారు. అప్పలనరసయ్య పెద్ద కుమారుడైన లింగరాజు మాస్టారు, సావిత్రమ్మ దంపతులు ఈ పండుగను జరిపారు. ఈ ఏడాది లింగరాజు గారి పెద్ద కుమారుడు దామోదరరావు మాస్టారు, అతని సతీమణి ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఈ ఉత్సవం ప్రారంభమైంది. వీరంతా వాండ్రంగి వంశీయులే. బంధుగణం రాకతో వాండ్రంగి గ్రామం కళ కళ లాడింది. స్వామి గురప్ప దేవునికి భక్తి, ప్రపత్తులతో పూజాదికాలు, మొక్కుబడులు జరిపారు. గురప్ప దేవుని ఆశీస్సులతో శిష్టకరణాలంతా సుఖ, సంతోషాలతో ఉన్నారు. కోవిడ్ సంక్షోభంలో కూడా ఎవ్వరికీ ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా గురప్ప దేవుడు కంటికి రెప్పలా కాపాడారని భక్తుల విశ్వాసం. ఆ దేవుణ్ణి గుండెల్లో పెట్టుకుని ఆరాధిస్తే అన్నీ శుభాలే కలుగుతాయి

*- రాజేష్ బెహరా*

## ఐక్యవేదిక సభ్యుని పెళ్ళి వేడుక శిష్టికరణ ప్రముఖుల హాజరు

ఐక్యవేదిక సభ్యుడు భరత్ వికాస్, రాగ వినీత ల వివాహం తేది 11.02.2022న రవీంద్రనగర్ రోడ్ సంపత్ సౌభాగ్య కన్వెన్షన్ హాల్ విశాఖపట్నం, రిసెప్షన్ కోటబొమ్మాళి లో అంగరంగవైభవంగా జరిగింది.

